# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: సాయి కృష్ణ, సంపుటి : 01 సంచిక - 239 పేజీలు - 6 ఆదివారం 21 జూలై 2024



**విలేకరులు కావలెను**

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## మూసీ ప్రక్షాళనతో విశ్వనగరానికి

# మరింత శోభ

**హైడ్రా ద్వారా సమస్యల సత్వర పరిష్కారం గోపన్‌పల్లి ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై20:** మురికికూపంగా మారిన మూసీని సుందరీకరణ చేయడంతో పాటు హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ నగర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు విపత్తుల నిర్వహణకు హైడ్రా అనే సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గోపన్‌పల్లిలో కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి ఉమెన్ బైకర్స్‌ను అనుమతించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ ఫ్లైఓవర్ ద్వారా శేరిలింగంపల్లి అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తమ ప్రభుత్వానిదని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందుకోసం త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేసి లక్షా యాభై వేల కోట్లతో పనులకు శ్రీకారం చుడతామని వివరించారు. రానున్న ఐదేళ్లలో ప్రపంచ నలుమూలలు పర్యాటకులు సందర్శించేలా మూసీ అభివృద్ధికి సంపూర్ణ ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మూసీని చూడగానే ప్రజాప్రభుత్వం గుర్తొచ్చేలా తీర్చిదిద్దుతామని చెప్పారు.



- ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు..
పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు..
- రాష్ట్రపతిని కూడా కలిసి చెబుతాం..
- తెలంగాణ నిరుద్యోగులపై రేవంత్ ప్రభుత్వం కక్ష కట్టింది : కేటీఆర్

## కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనానికి

# మేడిగడ్డనే సాక్ష్యం

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై20:** ‘‘రాష్ట్రంలోని నిరుద్యోగులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష కట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగుల అంశంపై రాజ్‌భవన్‌లో గవర్నర్ రాధాకృష్ణన్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. గవర్నర్‌తో భేటీ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజ్యాంగం మీద జరుగుతున్న దాడిని వివరించి చెప్పేందుకు కేసీఆర్ ఆదేశాల మేరకు గవర్నర్‌ను కలిశామని కేటీఆర్ తెలిపారు. రెండు ముఖ్యమైన అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గవర్నర్‌కు తెలియజేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతూ.. అప్రజాస్వామికంగా విద్యార్థులపై దాడులు చేసి కేసు పెడుతున్నట్లు చెప్పాం. విద్యార్థులపై లాఠీలు ఝులిపిస్తూ.. భయానక వాతావరణం సృష్టించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను యూనివర్సిటీల్లో చూస్తున్నామని కేటీఆర్ తెలిపారు.

**ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు..**

మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి ప్రకటనలు ఇచ్చారని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. కేసీఆర్ హయాంలో జారీ అయిన గ్రూప్–1, 2, 3 నోటిఫికేషన్లు రద్దు చేసి పోస్టుల సంఖ్య పెంచుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని గుర్తు చేశామన్నారు. ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని గవర్నర్‌కు చెప్పామని కేటీఆర్ తెలిపారు. మెగా డీఎస్సీ అని చెప్పారు కానీ వేయలేదు. నిరుద్యోగ భృతి 4 వేలు ఇవ్వలేదు. అన్నింటికి మించి సిటీ సెంట్రల్ లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను బయటకు ఈడ్చుకొచ్చి హింసించారు. ఉస్మానియా యూనివర్సిటీలో హాస్టల్ ఉన్న విద్యార్థులపై

వివరాలు 2లో




## 25న అసెంబ్లీలో

# తెలంగాణ బడ్జెట్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై20:** 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను అసెంబ్లీలో తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 25న ప్రవేశపెట్టనుంది. 25న ఉదయం 9 గంటలకు అసెంబ్లీ కమిటీ హాలులో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై ప్రతిపాదనలపై చర్చించి బడ్జెట్‌కు ఆమోదం తెలపనుంది.బడ్జెట్‌ను వాస్తవిక అంచనాలతో రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక శాఖకు సూచించింది. ఆదాయ, వ్యయాలపై భారీ అంచనాలతో కాకుండా ఎంతమేరకు ఆదాయం వస్తుందనేది పక్కాగా లెక్కలు వేసి అంతమేరకే కేటాయింపులతో రూపొందించాలని ప్రభుత్వం నిర్దేశించింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒక్కసారి కూడా బడ్జెట్ అంచనాల ప్రకారం వంద శాతం వ్యయం చేయలేదని, ఈ ఏడాది ఆ లక్ష్యాన్ని

వివరాలు 2లో


## తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తాం



2లో

## సర్కారు నిర్లక్ష్యం వల్లే పెద్దవాగుకు గండి..

**ఆగ్రహం వ్యక్తం చేసిన హరీశ్‌రావు**



2లో

# రేవంత్ గుర్తుపెట్టుకో.. ఆ పనిచేస్తే ప్రజలు పాతరేస్తారు: ఎంపీ ఈటల

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై20:** సీఎం రేవంత్ రెడ్డికి పోలీసులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, కానీ ప్రభుత్వానికి జీ హుజూర్ అన్న అధికారులకు ఏ గతి పట్టిందో పోలీసులు ఒక్కసారి గుర్తుపెట్టుకోవాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చారు.పోలీసులు లాఠీ చార్జ్ చేయొచ్చని, కానీ ఐదేండ్ల తర్వాత ఓట్లు వేసేది పోలీసులు కాదని, యువకులనే విషయం రేవంత్ గుర్తుపెట్టుకోవాలన్నారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద శనివారం బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహాధర్నాకు ఈటల హాజరై మాట్లాడారు. రేవంత్‌కు అనుకూలంగా ఉన్న చానల్లో వారికి పాజిటివ్‌గా ప్రచారం చేయొచ్చని, కానీ కాంగ్రెస్ చేస్తున్న తప్పులను ప్రజలు లెక్కబెడుతున్నారన్నారు. కాంగ్రెస్ నిరుద్యోగులకు ఇచ్చిన ఏ మాటనూ నిలబెట్టుకోలేదని ఆయన ధ్వజమెత్తారు.ఎన్నికలు వచ్చిన సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చి ఓట్లడుగుతారని, ఆ తర్వాత వారు కనిపించరని ఎద్దేవాచేశారు. అధికారం ఉందని, పోలీసులను నమ్ముకుని యువతను దూరం చేసుకుంటే అధోగతి పాలవుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చిన్నచిన్న ఉద్యోగులు పైసా పైసా కూడబెట్టి స్థలాలు కొనుక్కుని ఇండ్లు కట్టుకుంటే 35 సంవత్సరాల తర్వాత వారి ఇండ్లు కూల్చివేయడం

వివరాలు 2లో



## తెలంగాణ నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై20:** తెలంగాణ ప్రభుత్వం నిరుద్యో గులకు శుభవార్త చెప్పింది. చేనేత, జౌళి శాఖలో ఉద్యో గాల భర్తీకి నోటిఫికేషన్ విడు దల చేసింది. ఇందుకు సంబంధించి ఆ శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్ తాజాగా కీలక ప్రకటన విడుదల చేశారు. క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్, టెక్స్‌టైల్ డిజైనర్ పోస్టులను ఈ ప్రకటన ద్వారా భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఎంపికైన అభ్యర్థులు తాత్కాలిక పద్ధతిలో మూడేళ్ల పాటు పని చేయాల్సి ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు. క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్, టెక్స్‌టైల్ డిజైనర్(22).. మొత్తం 30 పోస్టులను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. IIHTనుంచి చేనేత టెక్నాలజీ (DTH)లో డిప్లొమా హోల్డర్లు ఈ ఉద్యోగాలకు అప్లై చేసుకోవాలని శైలజా రామయ్యార్ తెలిపారు. అభ్యర్థులు ఇతర పూర్తి వివరాలను tsht.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందాలని ఆమె సూచించారు.

## రాష్ట్రంలో ఆరుగురు ఐఏఎస్ అధికారుల బదిలీ..

**- జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై20:** తెలంగాణలు పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేయడంతో పాటు మరికొందరికి పోస్టులను ఇచ్చింది. రవాణా, గృహనిర్మాణం, జీఏడీ ప్రత్యే కార్యదర్శి వికాస్ రాజ్‌ను నియమించింది. జేఏడీ ముఖ్య కార్యదర్శి బెనహర్ మహేశ్ దత్ ఎక్కాను, గిరిజన సంక్షేశాఖ కార్యదర్శి బాధ్యతలను ఏ శరత్‌కు అప్పగించింది. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొర్ర లక్ష్మిని బదిలీ చేసింది. రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) స్పెషల్ సెక్రెటరీగా ఎస్ హరీశ్‌ను, మేడ్చల్ మల్కాజ్‌గిరి అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా రాధికా గుప్తాను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

## 25న అసెంబ్లీలో తెలంగాణ బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

సాధించేలా రూపకల్పన చేయాలని సూచించింది.గత పదేళ్లలో 2019-20లో మాత్రమే బడ్జెట్ అంచనాల్లో 97.5 శాతం వ్యయమైనట్లు శ్వేతపత్రంలో రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది రాష్ట్ర ఆదాయ, రుణాల సేకరణ పెరుగుతున్నందున బడ్జెట్ రూ. 2.50 లక్షల కోట్ల వరకు చేరే అవకాశం కనిపిస్తోంది. కాగా ఈ నెల 23న కేంద్ర ప్రభుత్వం కూడా పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెడుతోందీ.

## రేవంత్ గుర్తుపెట్టుకో.. ఆ పనిచేస్తే ప్రజలు పాతరేస్తారు: ఎంపీ ఈటల

(మొదటి పేజీ తరువాయి)

దారుణమని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలందరికీ ఇండ్లు కట్టిస్తానని చెప్పిన రేవంత్, ఇప్పుడు పేదల ఇండ్లను అధికార మదంతో కూల్చివేస్తున్నారని ఈటల ధ్వజమెత్తారు. రేవంత్.. పైన ఉన్న బాస్ మెప్పు కోసం పని చేస్తే ప్రజలు పాతరేస్తారని రాజేందర్ హెచ్చరించారు. గ్రూప్ 2, 3 పోస్టులను పెంచాలని ఈటల డిమాండ్ చేశారు. కేసులు, లాఠీలు తమ పోరాటాన్ని ఆపలేవని రాజేందర్ పేర్కొన్నారు.

## తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తం

**- గ్రావిటీ ద్వారా నీటిని తరలిస్తం -ఈ సీజన్‌లో ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరాన్ని వినియోగిస్తం - మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి - బరాజ్‌ల పునరుద్ధరణపై ఎన్డీఎస్ఏ చైర్మన్‌తో ఢిల్లీలో భేటీ**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై20:** తుమ్మిడిహట్టి వద్ద కొత్త ప్రాజెక్టు కడతామని సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పునరుద్ఘాటించారు. మేడిగడ్డ మినహా ఎల్లంపల్లి నుంచి ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాంపోనెంట్లు అన్నింటినీ ఈ సీజన్‌లో వినియోగిస్తామని తెలిపారు. ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) సిఫార్సుల మేరకే మేడిగడ్డను పునరుద్ధరిస్తామని వివరించారు. రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం ఢిల్లీ వెళ్లిఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్‌జైన్‌తో భేటీ అయ్యారు. ఎన్డీఎస్ఏ మధ్యంతర నివేదిక మేరకు చేపట్టిన పనులు వివరించారు. సాంకేతిక పరీక్షలన్నీ పూర్తి చేయాలని, అప్పటివరకు బరాజ్‌లలో నీటిని నిల్వ చేయవద్దని ఎన్డీఎస్ఏ అధికారులు వెల్లడించినట్టు తెలిసింది. సోమవారం మరోసారి ఇంజినీర్ల స్థాయిలో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.



# మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులు

**- రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ - బస్ భవన్‌లో ఆర్టీసీ పనితీరుపై సమీక్ష**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై20:** హైదరాబాద్ బస్ భవన్ లో శనివారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పనితీరుపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థలోని అన్ని విభాగాల పనితీరు, మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకం అమలు, కొత్త బస్సుల కొనుగోలు, ఆర్థికపరమైన అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఉన్నతాధికారులు మంత్రి వివరించారు. అనంతరం క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తిస్తోన్న కండక్టర్లు, డ్రైవర్లతో వర్చ్‌వల్‌గా సమావేశమయ్యారు. మహబూబాబాద్, హయత్ నగర్ -2, నిజామాబాద్-2, అసిఫాబాద్, హుస్నాబాద్, నారాయణపేట, మిర్యాలగూడ, మధిర, సిద్ధిపేట, సంగారెడ్డి డిపోలకు చెందిన సిబ్బందితో స్వయంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోన్న సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న ఈ పథకాన్ని శుక్రవారం వరకు 68.60 కోట్ల మంది మహిళలు వినియోగించుకుని, రూ.2350 కోట్లను ఆదా చేసుకున్నారయని ఆయన తెలిపారు. సంస్థలోని ప్రతి ఒక్క సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో చేస్తుండటం వల్లే మహాలక్ష్మి పథకం విజయవంతంగా అమలవుతోందని ప్రశంసించారు. మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులకు సహకారం అందించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని పేర్కొన్నారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ కు ఇప్పుడున్న సర్వీసుల కంటే మెరుగైన రవాణా సౌకర్యాలకు ప్రయాణికులకు కల్పించాలని అధికారులకు సూచించారు.దాదాపు 12 ఏళ్ల తర్వాత సంస్థలో 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ పోస్టులకు సంబంధించిన నియామక ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోందని, జాబ్ కేలండర్ ప్రకారం ఆయా పోస్టులను వీలైనంత త్వరగా ప్రభుత్వం భర్తీ చేస్తుందని వివరించారు. కొత్త బస్సుల కొనుగోలుతో మరిన్ని ఉద్యోగాలు సంస్థకు అవసరమవుతాయని, అందుకు ప్రభుత్వానికి సంస్థ ప్రతిపాదనలు పంపుతుందున్నారు.ఆర్టీసీకి రాష్ట్రప్రభుత్వం సహాయసహకారాలను అందిస్తోందని చెప్పారు. ఇప్పటికే 2017కు సంబంధించిన పీఆర్సీని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు.




పెండింగ్ లో ఆర్పీఎస్ బాండ్లకు సంబంధించిన రూ.200 కోట్లను త్వరలోనే ప్రభుత్వం విడుదల చేస్తుందని చెప్పారు. విడతల వారీగా ఆర్టీసీ ఉద్యోగులు పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని చెప్పారు. సంస్థను మరింతగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం తరపున అన్ని రకాల చర్యలను తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక ఏడాదిలో ఇప్పటివరకు 38 డిపోల్లో లాభాల్లో ఉన్నాయని, మిగతా డిపోలు కూడా వృద్ధి సాధించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. కార్గో సేవలను విస్తరించేందుకు రిటైర్డ్ ఉద్యోగుల సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రయాణికులే వల్ల సంస్థ మనగలుగుతోందని, వారితో మర్యాదగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచించారు. సంస్థను తమ కుటుంబంలా భావించి ముందుకు తీసుకెళ్లాలని, ప్రత్యామ్నాయ ఆదాయం పెంచుకునేందుకు తమ విలువైన సలహాలు, సూచనలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు రూ.2350 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని, జీవో ప్రకారం రీయంబర్స్ కింద ఇప్పటివరకు రూ.1740 కోట్ల నిధులను ప్రభుత్వం సంస్థకు విడుదల చేసిందని తెలిపారు. ప్రతి రోజు సగటున 30 లక్షల మంది మహిళలను సంస్థ క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతోందని వివరించారు. సిబ్బంది కష్టపడి చేయడం వల్ల త్వరలోనే సంస్థ బిలియన్ డాలర్ (రూ.8500 కోట్లు) టర్నోవర్ కార్పొరేషన్ గా అవతరించబోతుందని తెలిపారు. ప్రస్తుతం దేశానికి రోల్ మోడల్ గా సంస్థ నిలిచిందని వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణ కాంత్, వెంకటేశ్వర్లు, పురుషోత్తం, వినోద్ కుమార్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్పతో పాటు హెచ్ఓడీలు, ఆర్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

### రిటైర్డ్ ఎంప్లాయిస్ మెడికల్ ఫెసిలిటీ స్కీం సభ్యత్వం విస్తరింపు

రిటైర్డ్ ఎంప్లాయిస్ మెడికల్ ఫెసిలిటీ స్కీం కింద లభించే ప్రయోజనాలను స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సంస్థ వర్తింపజేసింది. గతంలో ఉన్న నిబంధనల్లో మార్పు చేస్తూ కొత్త సర్క్యులర్‌ను సంస్థ జారీ చేసింది. ఈ మేరకు మార్పులు చేసిన సర్క్యులర్‌ను ఈ సమీక్షలో మంత్రి పొన్నం విడుదల చేశా రు. మెడికల్ రిటైర్డ్ అయిన సిబ్బందితో పాటు కారుణ్య ఉపాధి పొంద ని బాధిత జీవిత భాగస్వాములూ ఈ స్కీం సభ్యత్వాన్ని పొంది ప్రయోజనాలను పొందనున్నారు. సీలింగ్ ప్రకారం సభ్యత్వం పొం దిన లబ్ధిదారులు జీవిత కాలం వరకు వైద్య ఖర్చులకు రూ.4 లక్షల వరకు వినియోగించుకునే సదుపాయాన్ని సంస్థ కల్పించింది.

### తార్నాక ఆస్పత్రిలో ఫార్మసీ, సిటీ స్కాన్, ఎంఆర్ఐ వైద్య పరీక్షా కేంద్రాల ప్రారంభం

హైదరాబాద్ తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రిలో శనివారం ఉదయం నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్, ఎంఆర్ఐ ఆధునిక వైద్య పరీక్షా కేంద్రాలతో పాటు ఫిజియోథెరఫీ యూనిట్, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, ఫార్మసీని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిని ఆయన సందర్శించారు. చికిత్స కోసం వచ్చిన ఆర్టీసీ సిబ్బందితో ఆయన మాట్లాడారు. తార్నక ఆర్టీసీ ఆస్పత్రిలో వైద్యులతో మంత్రి సమావేశమయ్యారు. సిబ్బందికి అందిస్తోన్న వైద్య సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ సిబ్బందికి వైద్య సేవల విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, తమ కుటుంబ సభ్యుల్లాగా భావిస్తూ వైద్య సేవలను అందించాలని డాక్టర్లకు సూచించారు. తార్నక ఆస్పత్రి ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్, ఎంఆర్ఐ, ఆధునిక వైద్య పరీక్షా కేంద్రాలతో పాటు ఫిజియోథెరఫీ యూనిట్, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, ఫార్మసీని సదుపాయాలను సిబ్బంది వినియోగించుకో వాలన్నారు. టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్య ఆరోగ్య సంరక్షణకు పెద్ద పీట వేస్తూ తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీగా సంస్థ మార్చిందని అన్నారు. ప్రస్తుతం ప్రతి రోజు 1500 మంది ఉద్యోగులు ఓపీ సేవలను వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమా ల్లో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కృష్ణకాంత్, మునిశేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, తార్నాక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజామూర్తి, ఓఎస్డీ సైదిరెడ్డి, ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రీనివాస్, తపాడియా డయోగ్నస్టిక్స్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్ఎస్ తపాడియా, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనానికి మేడిగడ్డనే సాక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

దాడులు చేసి అప్రజస్వామికంగా వ్యవహరించారని వివరించి చెప్పాం. హెూం సెక్రటరీని పిలుచుకుని అడుగుతానని, విద్యార్థులపై దాడులు చేయడం సరికాదని గవర్నర్ అన్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

### పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు..

రెండోది.. ఈ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో న్యాయం పోరాటం చేస్తున్న విషయాన్ని, స్పీకర్‌ను కలిసి అభ్యర్థించిన విషయాన్ని గవర్నర్‌కు తెలియజేశాం. ఖైరతాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ మీద గెలిచి.. కాంగ్రెస్ టికెట్‌పై పార్లమెంట్‌కు పోటీ చేశారు. ఈ పార్టీ ఫిరాయింపుల విషయంలో తప్పకుండా నా పరిధిలో ఉన్నంత వరకు న్యాయం చేస్తానని గవర్నర్ చెప్పినట్లు కేటీఆర్ తెలిపారు.

### రాష్ట్రపతిని కూడా కలిసి చెబుతాం..

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రోటోకాల్ విషయంలో జరుగుతన్న అగౌరవాన్ని కూడా వివరించాం. ఈ విష యంలో ప్రభుత్వానికి లేఖ రాస్తానని గవర్నర్ చెప్పారు. ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం వాటిల్ల కుండా చూస్తానని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావా లని గవర్నర్ చెప్పారు. ఇక్కడితో ఆగకుండా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండే పెద్దలను కలిసి కాంగ్రెస్ నిర్వాకాన్ని వివరిస్తాం. రాష్ట్రపతిని కూడా కలిసి చెబుతాం. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు కునే వరకు, గ్రూప్-2, 3 పోస్టులు పెంచేదాకా, నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా ప్రధాన ప్రతిప క్షంగా బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని, నిరుద్యోగులకు అండగా ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ప్రజాభవన్‌లో "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం" పథకాన్ని ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వం

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై20:** రాష్ట్రం నుంచి సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా ఆర్థిక సాయం అందజేతసీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, సీఎం సలహాదారు (ప్రోటోకాల్ ) హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు, ఎంపీ లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ ఇతర అధికారులు




## సర్కారు నిర్లక్ష్యం వల్లే పెద్దవాగుకు గండి..

**- ఆగ్రహం వ్యక్తం చేసిన హరీశ్‌రావు**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై20:** అశ్వరావు పేట పెద్దవాగుకు గండి, కట్ట కొట్టుకుపోయిన ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగానే పెద్దవాగు ప్రాజెక్టుకు గండి పడిందని మండిపడ్డారు. రైతులు హెచ్చరించినప్పుడే జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమై గేట్లు తెరిచి ఉంటే రూ.వందకోట్ల నష్టం జరిగేది కాదన్నారు. కట్టమీద నుంచి నాలుగైదు గంటల పాటు నీళ్లు పొంగిపొర్లుతుంటే గేట్లు ఎత్తకుండా అధికారులు ఎందుకు ఆలస్యం చేశారని ప్రశ్నించారు. మూడు గేట్లుంటే.. రెండు గేట్లే ఎత్తడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పెద్దవాగు ప్రాజెక్టు బద్దలై.. గుమ్మడివల్లి గ్రామాన్ని ముంచేసి ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. అధికారుల నిర్లక్ష్యం ప్రదర్శించి వందల మంది గిరిజన బిడ్డల ప్రాణాలు ఫణంగా పెట్టారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.పెద్దవాగు ప్రాజెక్టు తెలంగాణ భూభాగంలోనే ఉన్నదని, పర్యవేక్షణ చేస్తున్నది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన నీటిపారుదల శాఖ అధికారులేనన్నారు. ప్రాజెక్టుకు గండి పడడంతో గుమ్మడివల్లి, రంగాపురం, కోయరంగాపురం, బుచ్చువారిగూడెం, నారాయణపురం గ్రామాల్లో తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలతోపాటు, పశుసంపదకు భారీ నష్టం వాటిల్లిందన్నారు. పెద్దవాగు ప్రాజెక్టు ఘటన ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. రక్షించండని అధికారులకు ఫోన్ చేసినా కనీస స్పందన లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి హెలికాప్టర్లు సరైన కాలంలో రాకంటే ఆ రోజు వరదలో చిక్కుకున్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారి ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు.పెద్దవాగు ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీరు దారుణమన్న హరీశ్ రావు, ప్రాజెక్టు కొట్టుకుపోయి రెండు రోజులైనా మంత్రులకు తీరిక దొరకలేదా? అంటూ నిలదీశారు. ముగ్గురు మంత్రులుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఒరగబెట్టింది ఏమిటని నిలదీశారు. ఇసుకమేట వేసిన ప్రతి ఎకరాకు రూ.25వేలు చెల్లించి రైతులను ఆదుకోవాలని, పంట నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం కింద ఎకరాకు రూ.10వేలు పరిహారం ఇవ్వాలన్నారు. ప్రత్యా మ్నాయ పంటల సాగుకు ఉచితంగా విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం సరఫరా చేయాలని.. పశు వులు కోల్పోయిన రైతులకు ప్రకృతి వైపరీత్య నిధి నుంచి ప్రభుత్వం వెంటనే సహాయం హరీశ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కారణాలు గుర్తించేందుకు, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేందుకు ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## భారీ వర్షాలు, గోదావరి వరదలపై సచివాలయంలో మంత్రి సీతక్క సమీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై20:** ఉమ్మడి ఆదిలాబాద్ ఇన్చార్జి మంత్రిగా జిల్లాల కలెక్టర్లు, ములుగు కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడుతూ గోదావరి వరద పరిస్థితి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకున్న మంత్రి సీతక్క వరదల పట్ల అధికారులను అప్రమత్తం చేసిన సీతక్క , గోదావరి సమీప గ్రామాలు, లోతట్టు ప్రాంతాల్లో అధికారులను అందుబాటులో ఉంచాలని ఆదేశాలు వాగులు ఉప్పేంగే ప్రాంతాల్లో పోలీసుల నిఘా వుంచాలనీ సూచనలు గత అనుభవాల దృష్టిలో ఇప్పటికే ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేసిందని వెల్లడి ఇప్పటికే కంట్రోల్ రూం, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం.

# వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- విద్యుత్ శాఖ అధికారి ఏఈ ప్రణీత్**

**తొలి అక్షరం/పెద్ద గూడూరు,జూలై20:** వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ పెద్ద గూడూరు విద్యుత్ శాఖ అధికారి ఏఈ ప్రణీత్ అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు.తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదు.విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు.విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను.పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు.ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు. బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి.కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదు.చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి.క్వార్టర్ లలో ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు. గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు.ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్ళు పెట్టిన వస్తువును ముట్టవలెను.ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలెను.వర్షం పడుచున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ కంప్యూటర్ ల స్విచ్ లను ఆఫ్ చేయవలెను,లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది.కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు.ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి జెఏఎం,ఏఎల్ఎం,ఎల్ఏం లేదా ఏఈ దృష్టికి తీసుకెల్లాలి.

# రెండు రోజులు భారీ వర్షాలు

**- మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- ఏఈ విద్యుత్ శాఖ పాండు**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై20:** వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయి కావున మండలప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల విద్యుత్ శాఖ ఏం.ఏమి పాండుఅన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు.తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదు.విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు.విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను.పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు.ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు.బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి.కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదు.చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి.క్వార్టర్ లలో ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు. గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు.ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను.ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలెను.వర్షం పడుచున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ కంప్యూటర్ ల స్విచ్ లను ఆఫ్ చేయవలెను,లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది.కరెంటు లైన్ క్రింద సెల్



ఫోన్ మాట్లాడకూడదు.ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి జెఏఎం,ఏఎల్ఏం,ఎల్ఏం లేదా ఏఈ దృష్టికి తీసుకెల్లాలనీ మండల ప్రజలను కోరారు.





# నాసిరకం పనులు చేసి బిల్లులు దండుకుంటున్న కాంట్రాక్టర్లు ప్రజా ప్రతినిధులు

**- మున్సిపల్ అధికారులతో కుమ్మక్కై నాణ్యత పాటించని కాంట్రాక్టర్లు - మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలి**

**- స్థానిక ప్రజల ఆందోళన**

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై20:** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు లో అంబేద్కర్ విగ్రహం నుండి కంటియపాలెం రోడ్డు డొంక దారి సంత బజార్,రాజీవ్ నగర్ సమీపంలో ఉన్న నాలుగు బాటల కూడలిలో గత కొన్ని రోజులుగా రోడ్డు ధ్వంసమై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడిన మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్లు ప్రజాప్రతినిధులు స్పందించకుండా నాసిరకం పనులు చేయించిన కాంటాక్టతో కుమ్మక్కై నిత్యం రద్దీగా ఉండే ఈ దారిలో ప్రమాదాల గురైన పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు.నాసిరకం పనులు చేసి ప్రజల సొమ్ము దండుకుంటున్న కాంట్రాక్టర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సైడ్ కాలవలు త్వరగా నిర్మించాలి

**- ఎలాంటి ప్లాన్ లేకుండా రోడ్డు వేసిన అధికారులపై చర్య తీసుకోవాలి**

**- కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి బాష్మియా పరికి మధుకర్**

**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై20:** మండలం కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఇటీవల గ్రామంలో నిర్మిం చిన సిసి రోడ్డు కారణంగా సైడ్ కాలవల నిర్మాణం పూర్తి కాకుండా ఉండడంవల్ల వర్షానికి ఇళ్లల్లోకి నీళ్లు చేరిన బాధితులను కలామ్స్ ఫౌండే షన్ సభ్యులు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎలాంటి భవిష్యత్ కార్యాచరణ లేకుండా లాబర్జనే దేయంగా ఇష్టాను సారంగా సిసి రోడ్లు నిర్మించడం వలన పిల్లల్లోకి నీళ్లు చేరి ప్రజల తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన చెందారు.రోడ్డు నిర్మాణం జరిగే ముందే సైడ్ కాలవలు నిర్మించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేదాన్ని వారు అన్నారు. తక్షణమే సైడ్ కాలవలు నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఇంట్లోకి నీళ్లు వచ్చిన భూపతి వీరన్న కుటుంబాన్ని పరామర్శించి వారిని వారి కొడుకు దగ్గరికి హైదరాబాద్ కు వెళ్లడానికి వారికి సంబంధించిన వస్తువులను ట్రాలీ ఆటో లో ఎక్కించడానికి కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు సహ కరించి



పంపించడం జరిగింది.అసలైన వర్షాకాలం ఇక ముందుందని ఇప్పటికైనా అధికారులు మేలుకొని సైడ్ కాలువలు నిర్మించి లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇళ్లకు రక్షణ కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు పోగుల అశోక్,ఊడుగుల రాజు,కుక్కల రాజు,సతీష్,గుల్లపల్లి మధు, గుడిగంటి అనిల్,ఈరమలరాజు,సమ్మెట కృష్ణలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి



**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై20:** నర్సంపేట డివిజన్ పరిధిలోని చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలతో పాటు స్టేషన్ భవనం పై వున్న సెంట్రి పోస్ట్ ను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ వున్న ఖాళీ స్థలాల్లో మొక్కల పెంపకం చేపట్టాలని పోలీస్ కమిషనర్ అనంతరం పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను పోలీస్ కమిషనర్ అడిగితెలుసుకోవడంతో పాటు,పెండింగ్ కేసులు, దర్యాప్తు వున్న కేసుల వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఎస్. ఐ అరుణ్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవలే 16 చింతల తండాలో జరిగిన ఘటనపై కూడా వివరాలను అడిగి తెలుసుకుని బాధితులకు మరియు గ్రామస్తులకు భరోసాను అందిస్తానని తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపి పలు కేసులకు సంబంధించిన కేసు డైరీ లను పరిశీలించారు. ఈ తనిఖీల్లో నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్,సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఆర్థికంగా చేయూతనందిస్తున్న ఎల్ల గౌడ్

**- ఎల్లా గౌడ్‌ను అభినందించిన హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**




**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై20:** తొర్రూర్ మండలం గుర్తూరు గ్రామానికి చెందినటువంటి ఉమ్మగాని ఎల్లగౌడ్ ప్రస్తుతం వరంగల్ మామునూరు క్యాంపులో ఏఎస్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి ఎల్లా గౌడ్ పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గుర్తూరు గ్రామంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలు ఎవరు చనిపోయిన వారి కుటుంబానికి సామాజిక సేవా కార్యక్రమంలో ముందుండి ఆర్థిక సాయం చేసి ఆ కుటుంబానికి అండగా నిలిచి తన వంతు పాత్ర పోషిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...పేద ప్రజల కోసం ఆర్థికంగా సామాజికంగా కార్యక్రమం చేస్తున్న వారికి భగవంతుడు మంచి ఆశీస్సులు ఇవ్వాలని కోరుకుంటూ సాయం చేయాలనే మనసున్న మీలాంటి వారిని పాలకుర్తి నియోజకవర్గం లో అందరూ ఆదర్శంగా తీసుకొని అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నారు.అదేవిధంగా తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎల్ల గౌడ్ 600 కీ చైన్లు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, పెద్ద వంగర మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, గుర్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,మండల యూత్ నాయకులు,సోషల్ మీడియా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల భాగస్వామ్యం తప్పనిసరి

**- జిల్లా విద్యాశాఖాధికారి రాదాకిషన్**

**- మండల విద్యాధికారి నీలకంఠం**





**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై20:** ప్రభుత్వ బడుల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం తప్పని సరి అని జిల్లా విద్యా శాఖాధికారి రాదాకిషన్ అన్నారు. పాపన్నపేట ఉన్నత పాఠశాల లో శనివారం జరిగిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల చదువులో తల్లిదండ్రుల భాగస్వామ్యం తప్పకుండా ఉండాలని ఇంటి దగ్గర చదువుకునే వాతావరణం కల్పించాలని,ఇంట్లో చదువుకునే మూలను (లర్నింగ్ కార్నర్ )ఏర్పాటు చేయాలని అన్నారు. అంతేకాకుండా టివి లకు దూరంగా ఉంచాలని సూచించారు. ఇంటింటా చదువుల పంట కార్యక్రమ యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని అబ్యాసాల సాధన చేయించాలని తెలిపారు.వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ సమావేశంలో మండల విద్యాధికారి నీలకంఠం, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భవాని,ఉపాధ్యాయులు వెంకటేశం, నాగరాజు, అంజాగౌడ్, నింగప్ప, ప్రవీణ్,వేణు గోపాల్ రెడ్డి,రియాజ్,మంగ నర్సింలు,మోహన్ రావ్, యాదయ్య, రమేష్, కృష్ణ కాంత్,అనిల్ పద్మ, సుభాష్,శ్రీనివాస్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ప్రవీణ్ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై20:** తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్ జన్మదిన వేడుకలను మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పుట్టిన రోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలోని గ్రౌండ్లో కేకు కట్ చేసి అనంతరం వాలీబాల్ క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మర్సకట్ల అనిల్ కుమార్,టియుడబ్ల్యూ 143 ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు దేవరకొండ క్రిష్ణ ప్రసాద్,సంస్థ ప్రతినిధులు,మియాపురం రమాకాంత్,కాసోజు రాజేష్, దరావత్ చరణ్,మద్దెల సంతోష్,నక్క మహేందర్,మధు,వాలీబాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ: మాజీ సర్పంచ్ బుక్షం రెడ్డి

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై20:**ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ సహకారంతో నరసింహుల పేట మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ బండ బిక్షం రెడ్డి ఆధ్వర్యంలో 3 లక్షల 25వేల రూపాయలు చెక్కులు 10,మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ. చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,మాజీ దేవస్థానం చైర్మన్ వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు



పటేల్ రామన్న గౌడ్, మంచినీళ్ల శ్రీనివాస్ రెడ్డి,సంకపల్లి నరసింహారెడ్డి, ఆర్ఎస్ కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకే కార్యశాల

**- కథ,కవిత,పాట రచనపై అక్షరాలతో వర్క్‌షాపు**

**- హెచ్‌ఎం బి రామ్మోహన్ రావు**




**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై20:** విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు, కథ, కవిత, పాట రచన చేసేందుకు అక్షరాల తోవ సాహితీ సంస్థ కార్యశాల నిర్వహించడం అభినందనీయుమని నర్సింహులపేట మండల కేంద్రంలోని హైస్కూల్ హెచ్‌ఎం బొబ్బిళ్లపాటి రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యశాలనుద్దేశించి హెచ్‌ఎం మాట్లాడుతూ...మార్పును కోరేది సాహిత్యవున్నారు.వైవిధ్యంగా ఆలోచిస్తే మన మనసుల్లో అనేక కథలు పుడతాయున్నారు. కథయినా,కవితయినా,పాటైనా,ఇంకా ఏదైనా రచనలు చేయాలనుకున్నప్పుడు చుట్టూ ఉన్న సమాజాన్ని పరిశీలించాలని, అధ్యయనం పెంచుకోవాలని విద్యార్థులకు సూచి ంచారు.ఈ కార్యశాలను ఉపయోగించుకుని భవిష్యత్‌లో సాహితీవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.గత ఆరు సంవత్సరాలుగా విద్యార్థుల్లో సాహిత్య జిజ్ఞాసను పెంపొందిస్తున్న అక్షరాలతోవ సంస్థను అభినందించారు.అనంతరం విద్యార్థులకు గేయ రచనపై నామా పురుషోత్తం,కథా రచనపై రాచమళ్ల ఉపేందర్,కవితా రచనపై దాసరోజు శ్రీనివాస్ బోధించడమే కాకుండా వారితో కథలు, కవితలు,గేయాలు రాయించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతరరాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

**- రూ.11,20,000 రూపాయలు విలువ గంజాయి స్వాదినం - వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై20:** తొర్రూర్ ఎస్సై జగదీష్ సిబ్బందితో తొర్రూర్ శివారు దుబ్బ తండ దగ్గర ఉదయం 9 గంటల సమయాన వాహనాల తనిఖీ చేయుచుండగా,ఒక బొలెరో వాహనం అనుమానాస్పదంగా,స్పీడ్ గా వస్తుండగా అట్టి వాహనాన్ని ఆపడంతో అందులోని నలుగురు (ఇద్దరు మగ,ఇద్దరు ఆడ మనుషులు) వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నం చేయగా వెంటనే వారిని అధువులోకి తీసుకొని వారి బొలెరో వాహనం చెక్ చేయగా అందులో వెనకాల మూడు ప్లాస్టిక్ సంచులలో నిండా 33 ప్యాకెట్ల గంజాయి లభించింది.వెంటనే వారిని అదుపులోకి తీసుకొని వారిని విచారించగా గత కొంతకాలంగా ప్రభుత్వ నిషేదిత గంజాయి వ్యాపారం చేస్తున్నాట్టు,తరుచుగా ఒరిస్సా నుండి తీసుకుని వచ్చి తెలంగాణ హైదరాబాదులో అమ్ముకుంటామని,అదే మాదిరిగా శనివారం కుడా గంజాయి ప్యాకెట్లను ఒడిస్సా నుండి తీసుకొని రాజమండ్రి విజయవాడ, కోదాడ సూర్యాపేట దంతాలపల్లి మీదుగా హైదరాబాద్ కు వెళుండగా పట్టుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు.వీరి వద్ద మొత్తం గంజాయి సుమారుగా 60కేజీ లు విలువ సుమారుగా రూ.11,20,000రూపాయలు ఉంటుంది.గంజాయి తరలించుటకు వాడిన వాహనాన్ని,4మొబైల్ ఫోన్ లను స్వాదినపర్చుకొని నిందితులను రిమాండు కు తరలించడం జరిగింది.చాకచక్యం గా



వ్యవహరించి గంజాయి నిందితులని పట్టుకున్న ఎస్సై జగదీష్,సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.మీడియా సమావేశంలో తొర్రూర్ సీఐ సంజీవ,ఎస్సై జగదీష్,దంతాలపల్లి ఎస్సై రాజు,ఎస్సై క్రాంతి కిరణ్,సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలి - అధికారులు హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై20:** కలెక్టరేట్ మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ శనివారం సమావేశ మందిరం నుండి జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్స్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇరిగేషన్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయితీ రాజ్, సంబధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని



వాతావరణ నిపుణులు సూచనల మేరకు అధికార యంత్రాంగం అప్రమత్తమై సిద్ధంగా ఉండాలని ఎలాంటి పరిస్థితులు ఐనా ఎదురుకొనేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామాలు,పట్టణాల్లో పాత భవనాలు ఉంటే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చెరువులు,కుంటలు,వాగులు,వల్ల ప్రవాహం, చెరువుల వద్ద నీటి మట్టం ఎప్పటికపుడు గమనిస్తూ ఉండాలనీ కలెక్టర్ సూచించారు.ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బృందంలో రెవెన్యూ, పోలీస్,పంచాయితీ,మున్సిపల్ సిబ్బంది ఉంటారు.ఏదైనా సమస్యలు ఉంటే వారు వెంటనే వెళ్ళి పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు,భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఆస్తి, జంతు, ప్రాణ నష్టాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో ఉన్న ఎస్సి,ఎస్టీ,బీసీ, మైనార్టీ,ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు,జడ్పీ సీఈఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్,వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి,వెల్ఫేర్ ఆఫీసర్స్ కలెక్టరేట్ ఏఓ వేంకట రమణ, సుపర్డెంట్స్ పవన్ కుమార్,భద్రకాళీ,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసిల్దార్స్,ఎంపీడిఓస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి ఇల్లు కూలిపోవడంతో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆర్థిక సహాయం




**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై20:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని సంజీవయ్య కాలనీ 14 వ వార్డులో శనివారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి కోట్ల మంజుల అనే మహిళా కు చెందిన ఇల్లు కూలిపోవడంతో ఆ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిరాలి ఇంటిని సందర్శించి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కి సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోట్ల మంజులకు అత్యవసరంగా 10 వేలు ఆర్థిక సహాయం ఆ కాలనికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో పంపించారు కోట్ల మంజుల పునరావాసం కోసం డబుల్ బెడ్ రూం తరలించాలని ఎమ్మెల్యే అదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర ఆనంద్, లక్ష్మమ్మ, స్వప్న, నర్సిములు,శాంతయ్య, శ్రీనివాస్,రాజు, రాఘవేందర్, మల్లిఖార్జున్, రమేష్,కాలనీ వాసులు రవి,జంగమ్మ,శివానంద్, నాగరాజు,రమేష్, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో ఘనంగా పల్లకి సేవ

**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై20:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వన దుర్గాభవాని మాత సన్నిధిలో పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం రాత్రి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకి సేవ నిర్వహించారు. ఆలయ పాలకమండలి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది ముందుగ అమ్మవారి మూల విరాట్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లకిలో ఏర్పాటు చేసిన ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయం నుండి ప్రారంభమైన ఈ పల్లకి సేవ శివాలయం మీదుగా కొనసాగి రాజగోపురం గుండా ఆలయం వరకు చేరుకొగ వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు అమ్మవారి పల్లకి సేవలో పాల్గొని తరించి పోయారు.






# కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే నెరవేరుస్తాం

**- రైతు ఆనందం కోసం రుణ మాఫీ**

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై20:** వరంగల్ డిక్లరేషన్ సభ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారని, ఆ మేరకు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పెద్దనాగారం స్టేజ్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పదేళ్లు అధికారంలో ఉండి కూడా కేసీఆర్ రూ.28 వేల కోట్ల రైతు రుణమాఫీ చేయలేకపోయారన్నారు.ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పామని,ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పారని, ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా.రుణమాఫీ చేస్తూన్నామన్నారు.పార్టీకి నష్టమని తెలిసి కూడా ఆనాడు సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమని చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం విక్రమార్క,డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ సారధ్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారని,ఆయన మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారని చెప్పారు.ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని, వ్యవసాయ విధానంలో దేశం తెలంగాణను అనుసరించేలా ఉండాలన్నారు.జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజని, రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నామని పేర్కొన్నారు. రూ. 7 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్లనున్నాయని, నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తామని, ఆగస్టు 15లోపు రూ.2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఒకే విడతలో రూ.31 వేల కోట్లతో రుణమాఫీ చేయలేదని ఇనగాల పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లో సంక్షేమానికి రూ.30వేల కోట్లు ఖర్చు చేసింది అని అన్నారు.

## కొడ్గల్ లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్నిజడ్చర్ల మండలం కొడ్గల్ గ్రామ పంచాయతీ, పరిధిలోని మరియు గైరాన్ గడ్డ తండాలో ర్యాలీ నిర్వహించారు, అనంతరం తల్లి తండ్రులతో ఈ సందర్భంగా సూపర్ వైజర్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ..మూడు సంవత్సరాలు పూర్తయిన పిల్లలను అంగన్వాడి సెంటర్ లో చేర్పించండి వీరికి ఆట పాట కథల ద్వారా విద్య నేర్పించడం జరుగుతుందని తెలిపారు.చిన్నారులకు శారీరకంగా, భాషాభివృద్ధి, మేధో వికాసం,అభివృద్ధి సాంఘిక భావోద్వేగంగా, రసస్వాదన ఐదు విధాలా విద్యను పూర్తిగా నేర్పించండం జరుగుతుందని ప్రెమరి పాఠశాల విద్య కు సిద్ధం చేయడం జరుగుతుందని సూపర్ వైజర్ అరుణ్ జ్యోతి పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులను ప్రతి రోజు పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పాఠశాల టీచర్లు రోహిణి,మాధవి అంగన్వాడి సూపర్వైజర్ అరుణ్ జ్యోతి,అంగన్వాడీ టీచర్స్ జయమ్మ కృష్ణమ్మ మేఘమాల భాగ్య సునీత సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మన్న ప్రజాసేవకుడు

**- కష్టాల్లో ఉన్న వారికి నీడనవుతా...**

**- ఆపదలో ఉన్న వారికి తోడవుతా..**

**- ఎల్లవేళలా మీతో ఉంటాదు..**




**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై20:** అపదంటే నేను వున్నాను మహబూబాద్ జిల్లాలో ఆపదంటె నేను ఉన్నాను ఆయన నిశ్వార్ధపరుడు. మంచికి చెడుకు సమ్మనా అంటే నేను వున్నాను అంటే తనకు తోషిన సహాయం చేయడం అయన నైజం నేటివరకు ఒకటా రెండా పాఠశాల విద్యార్థుల మొదలుకొని మారుమూల తండాల ప్రజాజీవనం పై ఆలోచించే వ్యక్తే ఆయనే సామ్మిగౌడ్ ఏదీ ఏమైనా సమ్మీ గౌడ్ జిల్లాల్లో ఒక ఆదర్శ సామాజిక కార్యకర్త,అధికార పార్టీ కి నాయకుడు ఆయన సేవలను కాంగ్రెస్స అధిష్టానం గుర్తించి మంచి రాజకీయ భవిష్యత్ఇవ్వాలని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తంచేశారు.

## వర్షానికి కూలిన ఇళ్లను పరిశిలించిన మున్సిపల్ కమిషనర్ రాజయ్య



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై20:** గత మూడురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు సంజీవయ్య కాలనీ కోట్ల మంజుల నివాసి స్తున్న ఇల్లు శనివారం తెల్లవారుజామున కూలిపోవడంతో సమాచారం తెలుసుకున్న మున్సిపాలిటీ కమిషనర్ రాజయ్య సందర్శించారు. వెంటనే సిబ్బందితో మురికి కాలువ శుభ్రం చేయించారు. శిథిలావస్థలో వున్న ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ కేంద్రాలకు వెళ్లాలని కమిషనర్ రాజయ్య సూచించారు. **జడ్చర్ల రాజీవ్ నగర్ కాలనీ:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ రాజయ్య ఆదేశాల మేరకు శిథిలావస్థలో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను పరిశీలించడం జరిగింది ప్రజలను ప్రత్యామ్నాయ కేంద్ర తరలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆర్పీలు సరిత స్వాతి, వార్డు ఆఫీసర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.





## బంతితో బంగ్లాను వణికించి.. బ్యాటుతో బాదేసిన శ్రీలంక

మహిళల ఆసియా కప్‌లో ఆతిథ్య శ్రీలంక బోణీ కొట్టింది. తొలి మ్యాచ్‌లోనే బంగ్లాదేశ్‌పై లంక భారీ విజయం సాధించింది.దంబుల్లా స్టేడియంలో బంగ్లాను బంతితో వణికించిన శ్రీలంక.. ఆ తర్వాత బ్యాటుతోనూ బాదేసి విజయ గర్జన చేసింది. ఓపెనర్ విష్మి గుణరత్నే (52) హాఫ్ సెంచరీతో కదం తొక్కగా.. 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో సొంతగడ్డపై చమరి ఆటపట్టు సేన టైటిల్ వేటను ఘనంగా మొదలెట్టింది.స్వదేశంలో జరుగుతున్న ఆసియా కప్‌లో శ్రీలంకకు అదిరే ఆరంభం లభించింది. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన లంక గ్రూప్ 'బి'లోని బంగ్లాదేశ్‌ను చిత్తుగా ఓడించింది. తొలుత ప్రత్యర్థిని 118 పరుగులకే పరిమితం చేసింది. బౌలర్లు రాణించారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని లంక ఓపెనర్లు ఆడుతూ పాడుతూ ఛేదించింది.


# ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి

**- ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూలై20:** భారీ వర్షాల నేపథ్యంలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ, మునిసిపల్, పంచాయతీ రాజ్, ఇర్రిగేషన్ అధికారులకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డ్రెయిన్స్ లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు కలగకుండా ప్రతి డ్రెయిన్ నుండి వర్షపు నీరు ఆటంకం లేకుండా ప్రవహించేలా చూడాలన్నారు.జిల్లాలోని నీటి వనరుల నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు.రిజర్వాయర్, చెరువుల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన తెలిపారు.పొంగుతున్న వాగులు, నిండివున్న చెరువుల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకువాలన్నారు. నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్టుల వద్ద రాకపోకలు నిలిపి,బారికేడ్లు,సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని బాధ్యత గల అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కూలిపోయే ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు



తరలించాలన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలకు పాఠశాల,గ్రామ పంచాయతీ, ప్రభుత్వ భవనాలను గుర్తించి పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు.పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలన్నారు.విద్యుత్ వైర్లు తెగిపోతే వెంటనే మరమ్మత్తులు చేయాలని,వ్రేలాడే విద్యుత్ తీగలు, ఇండ్ల పై నుండి వెళ్లే తీగలు, రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్ల పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ షాక్ లతో ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వలు ఉండకుండా, చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు.రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, విద్యుత్, మునిసిపల్, ఇర్రిగేషన్ తదితర శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండా లని, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, విద్యుత్ ఎస్ఇ సురేందర్, ఆర్డీవోలు, ఎంపిడిఓ లు, తహాశీల్దార్లు, మునిసిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.



## ఫైనల్లో నాదల్.. రెండేండ్ల కల సాకారం

టెన్నిస్ దిగ్గజం రఫెల్ నాదల్ మట్టి కోర్టులో అదరగొడుతున్నాడు. ఒలింపిక్స్ పోటీలకు సన్నద్ధమవుతున్న నాదల్ బస్టాడ్ ఓపెన్ ఫైనల్లో అడుగుపెట్టాడు.శనివారం జరిగిన సెమీ ఫైనల్లో స్పెయిన్ బుల్ దుజె అజ్డుకోవిక్‌ను చిత్తుగా ఓడించాడు.అడ్జుకోవిక్ ధాటికి నాదల్ తొలి సెట్ కోల్పోయాడు. అయితే.. చాంపియన్ ఆటగాడైన అతడు ఒత్తిడికి లోనవ్వలేదు. రెండో సెట్‌లో పుంజుకొని.. మూడో సెట్ కూడా కైవసం చేసుకొని అడ్జుకోవిక్ ఫైనల్ ఆశలకు తెరదించాడు. తద్వారా బస్టాడ్ ఓపెన్ టోర్నీలో నాదల్ రెండేండ్ల తర్వాత తొలిసారి టైటిల్ పోరులో ఆడబోతున్నాడు.

# ఐపీఎల్ యజమానులతో బీసీసీఐ సమావేశం..




ఇండియన్ ప్రీమియర్ లీగ్ యజమానులతో భారత క్రికెట్ నియంత్రణ మండలి సమావేశంపై నెలకొన్న అనిశ్చితికి తెరపడింది. కానుంది. జూలై నెలాఖరున ముంబైలో పది ఫ్రాంచైజీ ఓనర్లను బీసీసీఐ పెద్దలు కలువనున్నారు.ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఈమధ్యే డిజైన్ చేసిన బీసీసీఐ ఆఫీసులో జూలై 30 లేదా జూలై 31వ తేదీనఈ సమావేశం జరుగనుంది.ఈ భేటీలో మెగా వేలం ఎప్పుడు నిర్వహించాలి? ఒక్కో ఫ్రాంచైజీ ఎంతమందిని అట్టిపెట్టుకోవాలి? వేలం ప్రక్రియలో ఎంత ఖర్చు చేయాలి? వంటి విషయాలు ప్రధానంగా చర్చించే అవకాశముంది. ఐపీఎల్‌లో ప్రతి ఫ్రాంచైజీ కనీసం 8 మందిని రీటైన్ చేసుకునే వీలుంది. అయితే.. వచ్చే సీజన్‌లో అట్టిపెట్టుకునే ఆటగాళ్ల సంఖ్యను తగ్గించాలని కొన్ని జట్ల యజమానులు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు మెగా వేలంలో అనుసరించబోయే రైట్ టు మ్యాచ్ నియమంపై కూడా బీసీసీఐతో ఐపీఎల్ వర్గాలు చర్చించనున్నాయి.

### రికార్డు ధరపై ఓ మాట


ఐపీఎల్ సీఈఓ హేమంగ్ అమిన్ ఇప్పటికే పది జట్ల యజమానులతో ఈ విషయాలపై మాట్లాడాడు. బీసీసీఐ సమావేశంలో ప్రధానంగా ప్రస్తావించాల్సిన అంశాలను ఆయనకు వాళ్లు తెలియజేశారు. ఇక వేలంలో రికార్డు ధరపై అన్ని ఫ్రాంచైజీలు ఓ మాట అనుకోనున్నాయి. ఈసారి అత్యధిక ధర రూ.20 కోట్లకు మించకపోవచ్చని అంచనా. అంతేకాదు అట్టిపెట్టుకునే ఆటగాళ్లకు చెల్లించాల్సిన జీతాలపై కూడా ఆయా ఫ్రాంచైజీలతో బీసీసీఐ చర్చించనుంది. దాంతో, నెలాఖరున జరుగబోయే ఈ సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.




## 'జర్నలిస్టు ప్రీమియర్ లీగ్' జెర్సీల ఆవిష్కరణ.. పాల్గొన్న 10 జట్లు


కేఎస్‌జీ జర్నలిస్టు ప్రీమియర్ లీగ్ జెర్సీల ఆవిష్కరణ వేడుకగా ఘనంగా జరిగింది. శనివారం ఉదయం సికింద్రాబాద్ జింఖానా స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు , చెన్నూర్ ఎమ్మెల్యే జి.వివేక్ వెంకటస్వామి లు ముఖ్య అతిథులుగా హాజరై జెర్సీలను విడుదల చేశారు.ఈ సందర్భంగా హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ.. క్రీడారంగం అభివృద్ధి, క్రీడాకారుల అభ్యున్నతికి నిత్యం పరితపించే జర్నలిస్టులే ఆటగాళ్లుగా మారిపోయి గ్రౌండ్‌లోకి దిగడం చూస్తుంటే సంతోషంగా ఉందని అన్నారు. ఈ టోర్నీలో తలపడుతున్న అన్ని జట్లకు ఆయన ఆల్ ద బెస్ట్ తెలిపారు. ఆ తర్వాత ఎమ్మెల్లే వివేక్ మాట్లాడుతూ జర్నలిస్ట్‌లు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతారని అన్నాడు.'జర్నలిస్టులతో నా అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పాత్రికేయలు నాకు మిత్రులుకాదు.. కుటుంబ సభ్యులు వంటి వారు. సమాజ హితం కోసం వారు చూపించే చొరవ అందరికి ఆదర్శప్రాయం. జేపీఎల్ విజయవంతం కావాలని కోరుకుంటున్నా' అని వివేక్ తెలిపారు. జేపీఎల్ ఇతర లీగ్‌లకు ఒక ట్రెండ్‌సెట్టర్‌గా నిలవాలని, జర్నలిస్టులు అద్భుతంగా ఆడి, అందరికి ప్రేరణగా నిలవాలని భరత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రుక్ష ఫుడ్స్ ఎండీ భరత్ రెడ్డి, లైఫ్ స్పాన్ సంస్థ స్పోర్ట్స్ హెడ్ భరణి, కేఎస్‌జీ సీఈఓ సంజయ్ హెచ్‌సీఏ సీనియర్ సభ్యులు ఆగంరావు, స్మయిల్‌గార్డ్ ఫౌండర్ శరత్, జూపర్ ఎల్ఈడీ ఫౌండర్ రమేష్‌లతో పాటు పది మీడియా సంస్థల జట్లు పాల్గొన్నాయి.

# చరిత్ర సృష్టించిన లేడీ కోహ్లీ.. ఆ ప్లేయర్ రికార్డ్ బద్దలు.. స్పెషల్ లిస్ట్‌లో అగ్రస్థానం..





మహిళల ఆసియా కప్ 2024 లో భారత్ తరపున స్మృతి మంధాన అత్యధిక పరుగులు చేసింది. దీంతో టోర్నీ తొలిరోజే భారత్-పాకిస్థాన్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది.ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ స్మృతి మంధాన ధీటుగా బ్యాటింగ్ చేసి తుఫాను ఇన్నింగ్స్ ఆడింది. తన బలమైన ఇన్నింగ్స్‌లో, స్మృతి తన పేరిట ప్రత్యేక రికార్డును కూడా సృష్టించింది.మహిళల ఆసియా కప్ 2024లో భారత్ తరపున స్మృతి మంధాన అత్యధిక పరుగులు చేసింది. దీంతో టోర్నీ తొలిరోజే భారత్-పాకిస్థాన్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ స్మృతి మంధాన ధీటుగా బ్యాటింగ్ చేసి తుఫాను ఇన్నింగ్స్ ఆడింది. తన బలమైన ఇన్నింగ్స్‌లో, స్మృతి తన పేరిట ప్రత్యేక రికార్డును కూడా సృష్టించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను వెనుక్కు నెట్టేసింది.నిజానికి, టీమ్ ఇండియా తరపున మహిళల %ు%20 ఇంటర్నేషనల్‌లో అత్యధిక పరుగుల రికార్డు ఇప్పటి వరకు హర్మన్‌ప్రీత్ కౌర్ పేరిట ఉంది. అయితే స్మృతి మంధాన పాకిస్తాన్‌పై 31 బంతుల్లో 45 పరుగుల ఇన్నింగ్స్‌తో దానిని అధిగమించగలిగింది. మంధాన 137 మ్యాచ్‌ల్లో 3365 పరుగులు చేయగా, హర్మన్‌ప్రీత్ 170 మ్యాచ్‌ల్లో 3349 పరుగులు చేసింది.భారత మహిళల జట్టు తరపున టీ20 ఇంటర్నేషనల్‌లో అత్యధిక పరుగులు చేసిన మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ మూడో స్థానంలో ఉంది. మిథాలీ 89 మ్యాచ్‌ల్లో 2364 పరుగులు చేసింది. అదే సమయంలో, జెమిమా రోడ్రిగ్స్ 96 మ్యాచ్‌ల్లో 2000 పరుగులతో నాలుగో స్థానంలో ఉంది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లోనే జెమీమా రెండు వేల పరుగుల స్కోరును సాధించింది. 77 మ్యాచ్‌ల్లో 1788 పరుగులు చేసిన షెఫాలీ వర్మ ఐదో స్థానంలో ఉంది.7 సార్లు ఛాంపియన్ అయిన భారత జట్టు మహిళల ఆసియా కప్ 2024ను కూడా అట్టహాసంగా ప్రారంభించింది. మొదటి మ్యాచ్‌లోనే చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. టాస్ గెలిచిన పాకిస్తాన్ మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. అది సరైనది కాదని తేలింది. పాక్ ఇన్నింగ్స్ ఆరంభం నుంచి తడబడింది. ఏ బ్యాటర్ కూడా భారీ స్కోరు చేయలేకపోయారు. ఈ కారణంగా ఆ జట్టు మొత్తం ఓవర్లు ఆడకుండానే 19.2 ఓవర్లలో 108 పరుగులకే పరిమితమైంది.లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో టీమిండియా 14.1 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 109 పరుగులు చేసి విజయం సాధించింది. స్మృతి మంధాన అత్యధిక స్కోరు 45 పరుగులు చేయగా, షెఫాలీ కూడా 40 పరుగులు చేసింది.





# టీ20 మ్యాచ్‌లో నక్క హంగామా..

క్రికెట్ మ్యాచ్‌లకు వర్షం అంతరాయం కలిగించడం చూస్తుంటాం. కానీ, విచిత్రంగా ఈసారి ఓ నక్క మ్యాచ్‌కు అడ్డుపడింది. ఇంగ్లండ్‌లోని ది ఓవల్ స్టేడియంలో ఈ సంఘటన జరిగింది.శనివారం సర్రే , హాంప్‌షైర్ జట్ల మధ్య టీ20 మ్యాచ్ జరుగుతుండగా ఎక్కడి నుంచో ఓ నక్క మైదానంలోకి దూసుకొచ్చింది. దాంతో, ఇరుజట్ల ఆటగాళ్లంతా కంగారు పడిపోయారు.అసలేం జరుగుతుందో అర్థంకాక అభిమానులు సైతం ఆందోళనకు గురయ్యారు. ఆ కాసేపటికి తేరుకొన్న ప్రేక్షకులు ఆ నక్కను ఫొటో తీసేందుకు పోటీ పడ్డారు. నక్క హంగామా చూసిన కెమెరా వ్యక్తులు కూడా దాన్ని చిత్రీకరించడం మొదలెట్టారు. దాంతో, అది గ్రౌండ్ నలువైపులా దౌడు తీసి అందర్నీ భయభ్రాంతులకు గురి చేసింది.



## నన్ను బెదిరిస్తున్నారు: పోలీసులకు ఫిర్యాదు చేసిన 'పొలిమేర2' నిర్మాత

హైదరాబాద్: 'పొలిమేర 2' సినిమా విషయంలో బెదిరిస్తున్నారంటూ నిర్మాత గౌరవ కృష్ణప్రసాద్ హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సినిమా నిర్మాణానికి రూ.6 కోట్లు ఖర్చు చేశానని అనంతరం డిస్ట్రిబ్యూషన్ హక్కులను వంశీ నందిపాటి, సుబ్బారెడ్డికి ఇచ్చానని కృష్ణ ప్రసాద్ తెలిపారు. లాభాల్లో 65శాతం ఇస్తానని చెప్పిన వంశీ నందిపాటి, సుబ్బారెడ్డి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిలింఛాంబర్‌లో పంచాయతీ నిర్వహించినట్లు ఫిర్యాదులో వెల్లడించారు. జులై 9న వంశీ, సుబ్బారెడ్డిలు జేఎన్టీయూ పిస్తా హౌస్ రెస్టారెంట్ వద్దకు పిలిచి దుర్భాషలాడి, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కృష్ణ ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కూతురు కోసం షారూక్ కష్టం.! వావ్.. ఇండస్ట్రీకి మరో సూపర్ హీరోయిన్ సుహానా.!



పఠాన్, జవాన్, డంకీ లతో హ్యాట్రిక్ కొట్టిన షారూఖ్ ఖాన్, నెక్ట్స్ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఆల్రెడీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన కూతురు సుహానాను వెండితెరకు పరిచయం చేసే బాధ్యతను స్వయంగా తీసుకున్నారు. కూతురితో కలిసి భారీ యాక్షన్ డ్రామాలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆల్రెడీ కింగ్ పేరుతో ఓ ను ఓకే చేసిన షారూఖ్, ఆ కోసం ప్రీపేర్ అవుతున్నారు.డంకీ రిలీజ్ తరువాత లాంగ్ బ్రేక్ తీసుకున్న షారూఖ్ ఖాన్ త్వరలో కొత్త స్టార్ట్ చేయబోతున్నారు. ఫస్ట్ తన కూతురితో కలిసి నటిస్తుండటంతో అప్ కమింగ్ విషయంలో స్పెషల్ కేర్ తీసుకుంటున్నారు బాద్‌షా. ఈ లో విలన్‌గా ఓ టాప్ స్టార్‌ను రంగంలోకి దించుతున్నారు.పఠాన్, జవాన్, డంకీ లతో హ్యాట్రిక్ కొట్టిన షారూఖ్ ఖాన్, నెక్ట్స్ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఆల్రెడీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన కూతురు సుహానాను వెండితెరకు పరిచయం చేసే బాధ్యతను స్వయంగా తీసుకున్నారు.కూతురితో కలిసి భారీ యాక్షన్ డ్రామాలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆల్రెడీ కింగ్ పేరుతో ఓ ను ఓకే చేసిన షారూఖ్, ఆ కోసం ప్రీపేర్ అవుతున్నారు.కూతురు డెబ్యూ మూవీ కావటంతో జాగ్రత్తలు తీసుకుంటున్నారు కింగ్ ఖాన్. స్క్రిప్ట్ నుంచి కాస్టింగ్ వరకు అన్ని దగ్గరుండి చూసుకుంటున్నారు. ముందు ఈ లో విలన్‌గా ఓ సౌత్ స్టార్ హీరోను తీసుకోవాలని భావించారు షారూక్.అయితే ఆ ప్లాన్ వర్కవుట్ కాకపోవటంతో బాలీవుడ్ హీరోనే రంగంలోకి దించుతున్నారు. రీసెంట్ టైమ్స్‌లో డిఫరెంట్ మూవీస్‌తో ఆకట్టుకుంటున్న అభిషేక్ బచ్చన్‌తో వార్‌కు రెడీ అవుతున్నారు బాద్‌షా.ఈ మధ్య కాలంలో ఎక్కువగా నెగెటివ్ షేడ్స్ ఉన్న రోల్స్ చేస్తున్న అభిషేక్ బచ్చన్న, కింగ్‌లో విలన్‌గా చేయడానికి ముందు కాస్త ఆలోచించారట. కానీ దర్శకుడు సుజయ్ ఘోష్ కథ చెప్పిన విధానం నచ్చి ఫైనల్‌గా ఓకే చేశారు.

## ఫ్యామిలీ మాన్ కాంబో రిపీట్ చేస్తున్న సమంత..

అనారోగ్య కారణాలతో సమంత బాధ పడిన సంగతి తెలిసిందే. తన అనారోగ్య కారణాలతో సినిమాలు వాయిదా పడ కూడదని కష్టపడి సినిమాలను పూర్తి చేసిన సమంత..కొన్ని నెలలు రెస్ట్ తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఈ పరిస్థితిలో తాను మళ్లీ సినిమాల్లో యాక్టివ్ అయ్యానని ఇటీవల ప్రకటించింది సమంత. ఆమె తదుపరి హిందీ వెబ్ సిరీస్‌లో నటించబోతోంది. ది ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్‌కి దర్శకత్వం వహించిన రాజ్ మరియు డికె దర్శకత్వంలో సమంత నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ త్వరలో విడుదలకు రెడీగా ఉంది. ఇక ఈ సందర్భంలోనే రాజ్, డీకే నిర్మిస్తున్న భారీ వెబ్ సిరీస్ లో సమంత నటించబోతోందని అంటున్నారు. ఈ సిరీస్ ను తుంబాడ్ ఫేమ్ డైరెక్టర్ డైరెక్ట్ చేస్తున్నారు.సమంత మాజీ భర్త నాగ చైతన్యతో డేటింగ్ చేస్తున్నట్లు పుకార్లు వినిపిస్తున్న నటి శోభిత దూళిపాళ్ల చివరిగా బాలీవుడ్ నటుడు ఆదిత్య రాయ్ కపూర్‌తో కలిసి ది నైట్ మేనేజర్ అనే వెబ్ సిరీస్‌లో కనిపించింది. ఇప్పుడు అదే ఆదిత్య రాయ్ కపూర్‌తో సమంత జత కట్టిందని అంటున్నారు. సినిమాల పరంగా నటి సమంతకు యశోద ఫరవాలేదు అనిపించుకున్న ఆ తర్వాత ఆయన నటించిన ఖుషి, శాకుంతలం సినిమాలు ఇబ్బంది పెట్టాయి. ఆ తరువాత అనారోగ్య కారణాలతో సమంత సినీ కెరీర్ లో మళ్ళీ పుంజుకోవాలని ప్రయత్నిస్తోంది. సమంతా హిందీ సినిమాలు చేస్తే బాగుంటుందని అందరూ అనుకుంటుంటే భావించగా, సమంత ఓటీటీ వెబ్ సిరీస్‌లలో నటిస్తోంది. ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 వెబ్ సిరీస్ సమంతకు భారీ హిట్ ఇచ్చిన తర్వాత, ఆమె సైటాడెల్ వెబ్ సిరీస్ విడుదల కోసం వేచి ఉంది.



# పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లింది ఇందుకే..



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ చాలా బిజీగా ఉన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి లాంటి కీలక శాఖలను చేపట్టిన ఆయన వరుస సమీక్షలు, సమావేశాలతో జూన్ నుంచి తీరిక లేకుండా ఉన్నారు. సినిమాలకు ఎన్నికల ముందే బ్రేక్ ఇచ్చేశారు. ప్రస్తుతం మంత్రిత్వ శాఖల పనులతో తలమునకలై పని చేస్తున్నారు. అయితే, ఇటీవల సడెన్?గా పవన్ కల్యాణ్ తన భార్య అనా లెజెనెవాతో కలిసి సింగపూర్ బయలుదేరారు. అయితే, ఇంత బిజీలో ఆయన ఎందుకు అక్కడి వెళ్లారా అని చాలా మంది ఈ విషయంపై ఆసక్తి కనబరిచారు. అయితే, సింగపూర్‌కు పవన్ ఎందుకు వెళ్లారో నేడు (జూలై 20) తెలిసింది.**మాస్టర్స్ అందుకున్న అనా...** తన భార్య అనా లెజెనెవా మాస్టర్స్ పట్టా అందుకునే కార్యక్రమానికి హాజరయ్యేందుకు సింగపూర్ వెళ్లారు పవన్ కల్యాణ్. నేడు (జూలై 20) జరిగిన ఈ కాన్వకేషన్?లో పవన్ పాల్గొన్నారు. ప్రతిష్ఠాత్మక నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ నుంచి ఆర్ట్స్ నుంచి మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు అనా. ఈస్టర్న్ ఏషియన్ ఆర్ట్స్, సోషల్ సైన్సెస్?లో ఆమె మాస్టర్స్ పూర్తి చేశారు.నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ కాన్వకేషన్?లో అనా లెజెనెవా మాస్టర్స్ అందుకున్న వీడియో, ఫొటోలను సోషల్ మీడియాలో జనసేన పార్టీ పోస్ట్ చేసింది. మాస్టర్స్ పట్టాతో అనా, పవన్ దిగిన సెల్ఫీని కూడా షేర్ చేసింది.


### ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్లు

అనా లెజెనెవా కాన్వకేషన్?కు హాజరైన పవన్ కల్యాణ్?పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇంత బిజీగా ఉన్నా ఈ కార్యక్రమానికి వెళ్లడంపై పొగుడుతున్నారు. భార్యను ఉన్నత చదువులు చదివేందుకు ప్రోత్సహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారంటూ ఫ్యాన్స్ అంటున్నారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్.. పిఠాపు రం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కూటమి ప్రభుత్వంలోకి రావటంతో డిప్యూటీ సీఎం పదవిని పవన్ దక్కించుకున్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, అటవీ, తాగునీటి సరఫరా సహా మరో రెండు శాఖల మంత్రిగా జూన్?లో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

### పవన్ కల్యాణ్ సినిమాల లైనప్

పవన్ కల్యాణ్ ఇంకా మూడు సినిమాలు పూర్తి చేయాల్సి ఉంది. అయితే, మరో మూడు నెలలు షూటింగ్‌కు వెళ్లడం కుదరదనేలా ఆయన ఇటీవలే చెప్పారు. ఆ తర్వాత కూడా వారంలో ఒకటి, రెండు రోజులు కుదిరినప్పుడు షూటింగ్?లు చేస్తానని చెప్పా రు. లైనప్‌లో ఉన్న మూడు చిత్రాలను పూర్తి చేస్తానని వెల్లడించారు. పవన్ కల్యాణ్ హీరోగా రానున్న ఓజీ సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. గ్యాంగ్?స్టర్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. సెప్టెంబర్‌లో రిలీజ్ అంటూ ముందుగా ప్రకటించినా.. వాయిదా పడింది.పీరియడ్ అడ్వెంచర్ యాక్షన్ మూవీ 'హరిహర వీరమల్లు' సినిమాపై కూడా చాలా ఆసక్తి ఉంది. పవన్ కల్యాణ్ హీరోగా ఉన్న ఈ చిత్రం మొఘులుల కాలం నాటి బ్యాక్?డ్రాప్?లో రానుంది. మూడేళ్ల క్రితమే షూటింగ్ మొదలైనా ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదు. మళ్లీ పట్టాలెక్కించేందుకు మేకర్స్ ఇటీవలే నిర్ణయించారు. అయితే, దర్శకుడు క్రిష్ ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకోగా.. దర్శకుడిగా జ్యోతి కృష్ణ బాధ్యతలు తీసుకున్నారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్?సింగ్ చిత్రాన్ని కూడా పవన్ చేయాల్సి ఉంది. ఎన్నికల ముందు ఈ చిత్రం నుంచి గ్లింప్స్ రిలీజ్ కాగా అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాల్లో పవన్ ఏది ముందు పూర్తి చేస్తారో.. ఎప్పుడు రిలీజ్ అవుతుందోనని ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా వేచిచూస్తున్నారు.

## సర్జరీ చేయించాలంటూ డొనేషన్ అడిగిన రేణూ దేశాయ్.. స్పందన చూసి ఆశ్చర్యం..!



ఇటీవలి కాలంలో రేణూ దేశాయ్ పేరు ఎక్కువగా వినిపిస్తుంది. ఆమె తన పిల్లల విషయంతో పాటు సేవా కార్యక్రమాల విషయంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే రేణు దేశాయ్.. తన వ్యక్తిగత విషయాలతో పాటు సినిమాలకు సంబంధించిన సంగతులను పంచుకుంటూ ఉంటుంది. అలాగే దేశ కాలమాన పరిస్థితులపైనా తన అభిప్రాయాలను తెలియజేస్తూ ఉంటుంది. ఇటీవల అకీరా నందన్‌పై నెగిటివ్ కామెంట్స్ పెట్టిన ఓ వ్యక్తిపై రేణూ దేశాయ్ విరుచుకుపడ్డారు. అకీరా ఫేస్ నచ్చకుంటే, చూడకు.. నీకు సిగ్గు లేకుండా నా అకౌంట్‌ను ఫాలో అవుతూ, నా కొడుకు మీద కామెంట్స్ చేస్తావంటూ తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేసింది.మరోవైపు తనపై జరిగే ట్రోలింగ్ చూసి కూతురు ఏడ్చిందంటూ పేర్కొంది.ఇక సోషల్ మీడియా ద్వారా ఫండింగ్ అడుగుతుంది. పెట్స్ కోసం సాయం చేయాలని కోరుతుంది. రేణూ దేశాయ్ తాజాగా ఓ పెట్‌కి సర్జరీ చేయించాలంటూ డొనేషన్ అడిగింది. ఈ మేరకు పెట్ పరిస్థితిని చూపిస్తూ ఇన్ స్టాలో స్టోరీ పెట్టేశారు. విరాళం కావాలంటూ పోస్ట్ పెట్టారు. ఆ తరువాత కొద్ది సేపటికి రేణూ దేశాయ్ మళ్లీ తన ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ పెట్టారు. మామూలుగా రేణూ దేశాయ్‌కి పదకొండు లక్షల మంది ఫాలోవర్లున్నారు. కానీ అందులో పది మంది మాత్రమే డొనేషన్ చేశారట. ఈ విషయం మీదే రేణూ దేశాయ్ స్పందించారు. ఇంకా చాలా మంది ఇస్తారని, ఎంతో మంది పెట్ లవర్స్ ఉన్నారని ఆశించిందట. కానీ పది మందే డొనేట్ చేశారని చెప్పుకొచ్చారు.చాలా మందికి పెట్స్ అంటే ఇష్టం ఉండటంతో ఎక్కువ మంది స్పందిస్తారని ఊహించానని.. అలాంటి ఈ రెస్పాన్స్ అంచనా వేయలేదని రేణూ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అది చూసిన నెటిజన్లు ఆమె ఫాలోవర్స్‌పై మండిపడుతున్నారు. వారికి ఏమాత్రం మనసు లేదని, మూగ జీవాలపై జాలి లేదని రకరకాలుగా కామెంట్స్ పెడుతున్నారు. ఇక రేణూ దేశాయ్ చివరిసారిగా టైగర్ నాగేశ్వరరావు చిత్రంతో పలకరించింది. ప్రస్తుతం మాత్రం సైలెంట్‌గా ఉంది.

## రీల్ హీరోనే కాదు.. రియల్ హీరో..చిన్నారికి సర్ప్రైజ్ ఇచ్చిన అడివి శేష్

సాధారణంగా షూటింగ్‌లో బిజీగా గడిపే కథానాయకులు తమకు సంబంధం లేని ఒకరి కోసం సమయం కేటాయించడం చాలా అరుదు. అయితే కేవలం సినిమాలతో పాటు సామాజిక కార్యక్రమాలు చురుకుగా పాల్గొనే సెలబ్రిటీస్ మాత్రమే అలా చేస్తుంటారు.ఈ కోవకి చెందిన వాడే హీరో అడవి శేష్. వైవిధ్యమైన సినిమాలతో.. విభిన్న కథలతో సినిమాలు చేస్తూ తనకంటూ ఓ మార్క్ క్రియేట్ చేసుకున్న శేష్..క్వాంటిటీ ఆఫ్ సినిమాల కంటే క్వాలిటీ ఆఫ్ సినిమాలను నమ్ముకునే హీరో. అయితే హీరోగా తాజాగా తన మంచి మనసును చాటుకున్నాడు. సమాజానికి ఉపయోగపడే పలు కార్యక్రమాలు చేసే అడవి శేష్ ఇటీవల క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్ని పాపతో రోజంతా సమయాన్ని గడిపారు. సినీ పరిశ్రమకు చెందిన ఓ సన్నిహిత వ్యక్తి ద్వారా ఈ చిన్ని అభిమాని గురించి తెలుసుకున్న శేష్, త్వరగా ఆమె, కుటుంబ సభ్యులని సంప్రదించారు. ఆ చిన్నారితో వీడియో కాల్స్ ద్వారా కనెక్ట్ అయ్యారు. ఇక పాపతో రోజంతా సరదాగా ఆడుతూ గడిపారు. దీంతో పాటు ఆ చిన్నిపాప, ఆమె కుటుంబ సభ్యులతో ఎప్పుడూ సన్నిహితంగా ఉంటున్న శేష్, అవసరమైనప్పుడు తన సపోర్ట్ ఉంటుందని చెప్పారు. కన్సల్టేషన్ కోసం హైదరాబాద్‌కు వచ్చినప్పుడు వారిని మళ్లీ కలుసుకున్నారు. శేష్‌కి డై – హార్డ్ అభిమాని అయిన ఆ చిన్నారి తన అభిమాన హీరోని కలవాలని చాలా కాలంగా కలలుకంది. ఆమె పరిస్థితి తెలుసుకున్న శేష్, ఆమె కలను నిజం చేయాలని నిర్ణయించుకున్నారు. రీల్ హీరోనే కాదు.. రియల్ హీరోనని తన గొప్ప మనసుని చాటుకున్నాడు.



## విడాకులకు అసలు కారణం అదే.. వర్ష బొల్లమ్మ ఇంట్రెస్టింగ్ కామెంట్స్..

ప్రస్తుత రోజుల్లో విడాకులు సర్వసాధారణంగా మారిపోయాయి. కొన్ని సంఘటనలు ఎంతో పవిత్రమైన వివాహ వ్యవస్థపై నమ్మకం తగ్గేలా చేస్తున్నాయి. ఇక సామాన్యుల విషయం పక్కన పెడితే సెలబ్రిటీ జంటలకు సంబంధించి నిత్యం ఏదో ఒక వార్త నిత్యం వైరల్ అవుతూనే ఉంది. దీంతో విడాకులకు సంబంధించి సోషల్ మీడియాలో నిత్యం ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంది. తాజాగా అభిషేక్, ఐశ్వర్యలు విడాకులు తీసుకున్నారంటూ వచ్చిన వార్తలు చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో యంగ్ హీరోయిన్ వర్ష బొల్లమ్మ విడాకులకు సంబంధించి ఆసక్తికరమైన కామెంట్ చేసింది. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే వర్షకు ఇటీవల ప్రముఖ సోషల్ మీడియా యాక్టివిటిస్ట్.. దీపిక నారాయణ్ భరధ్వాజ్, అసలు విడాకులకు కారణం ఏమై ఉంటుంది.? దీనిపై మీ ఉద్దేశం ఏంటని అడిగారు. దీనికి బదులిచ్చిన వర్ష.. విడాకులకు ప్రధాన కారణం పెళ్లే అంటూ బదులిచ్చారు. అంటే అసలు వివాహం చేసుకోవడం వల్లే విడాకులు అవుతాయన్న అర్థం వచ్చేలా వర్ష కామెంట్ చేసింది.దీంతో ఈ పోస్ట్ కాస్త వైరల్ అవుతుంది. ఈ పోస్ట్ చూసిన పలువురు నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. పెళ్లిపై వర్షాకు ఇలాంటి అభిప్రాయం ఉందా.? అయితే వర్షాకు పెళ్లి చేసుకునే ఆలోచన లేదా.? అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే వర్ష బొల్లమ్మ కెరీర్ విషయానికొస్తే ఈ బ్యూటీ.. తమిళ ఇండస్ట్రీ ద్వారా వెండి తెరకు పరిచయయమైంది. తర్వాత తెలుగు, మలయాళం, తమిళ వంటి భాషల్లో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఈ అమ్మడు ఇటీవల సందీప్ కిషన్ 'ఊరు పేరు భరవకోన' సినిమాలో హీరోయిన్‌గా నటించింది. ఈ మూవీ ఫిబ్రవరి 16న విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.

